కథల పోటీల్లో విద్యార్థి ప్రతిభ

ప్రశంసాపత్రం అందుకుంటున్న విద్యార్థి ఎస్ హరిఓం

జైనథ్, ఫిబ్రవరి 11 : మాచి రాజు బాల సాహిత్య పీఠం నిర్వహించిన 'బడి పిల్లల కథల పోటీ –2023'లో జైనథ్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్ హరిఓం ప్రతిభ కనబర్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో దూరదర్శన్ విశ్రాంత అదనపు డైరెక్టర్ జనరల్ డాక్టర్ రేపూరు అనంత పద్మనాభరావు సత్కరించారని ప్రధానోపాధ్యాయుడు పోరెడ్డి అశోక్ తెలిపారు. విద్యార్థికి ప్రశంసాపత్రం, రూ.500 నగదు బహుమతితో పాటు జ్ఞాపికను అందజేశారు. గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో ప్రముఖ బాల సాహిత్య రచయితలు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీతలు వెంకటరమణ, దాసరి వెంకటరమణ, మాచిరాజు బాల సాహిత్య పీఠం చైర్మన్ మాచిరాజు కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★ I, PURSHOTEM JAHWAR, S/O, RADHA KISHAN JAHWAR AND SEETA DEVI JAHWAR (Old name) R/o. H.No TRT - 222/56, SIRSILK COLONY Sirpur kagaznagar komrumbheem Asifabad District, I have changed my name as PURUSHOTTAM JHAWAR S/O RADHA KISHAN JHAWAR and SITA JHAWAR (New Name)
NTK-00000

★ I,SREENIVASULU DASARI,S/O DASARI VENKATA SUBBAIAH, (Old name) R/o H.No. A-1,KK-2 Bungalows, Mandamarri, Mandal: Mandamarri, Dist: Mancherial. I have Changed my name as DASARI SRINIVASULU S/O DASARI VENKATA SUBBAIAH, (New Name)
NTK-317348

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

నేపాల్ సెమినార్‌కు గిరిజన నేత ఎంపిక

మర్సుకోల తిరుపతి

ఉట్నూర్, ఫిబ్రవరి 11: నేపాల్ వేదికగా వరల్డ్ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించనున్న సెమినార్‌కు ఉట్నూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ గిరిజన నాయకుడు మర్సుకోల తిరుపతి ఎంపికయ్యారు. ఎన్‌జీవో ప్రతినిధులతో నిర్వహించే ఈ సెమినార్‌లో జిల్లా నుంచి తిరుపతి పాల్గొంటున్నారు. ఆదివాసీ బిరుదు గోండ్‌కు చెందిన మర్సుకోల తిరుపతి యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థలో పని చేస్తూ నిత్యం ఆదివాసీల హక్కుల నిరంతర పోరాటాలు చేశారు. ఈ సెమినార్‌కు ఎంపిక కావడంతో ఆదివాసుల సమస్యలు ప్రపంచానికి తెలియజేసే అవకాశం వచ్చిందని స్థానిక నాయకులు పేర్కొంటున్నారు. అలాగే తనకు ఈ అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

బోథ్‌లో 3.78లక్షల క్వింటాళ్ల పత్తి కొనుగోలు

బోథ్, ఫిబ్రవరి 11: బోథ్ మార్కెట్ కమిటీ పరిధిలోని జిన్నింగ్ మిల్లుల్లో ఆదివారం వరకు 3,78,549.45 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. 24,730 మంది రైతులకు చెందిన పత్తిని కొనుగోలు చేశారు. బోథ్‌లోని స్వప్న, రాఘవేంద్ర, సాయిదత్త, పొచ్చెరలోని సాయిబాబా, సొనాలలోని గురుసాహెబ్‌చందా, నేరడిగొండలోని దర్శన్ ఇండస్ట్రీస్‌లో సీసీఐ వారు 20,756 మంది రైతులకు చెందిన 3,35,923.18 క్వింటాళ్లు, ప్రైవేట్ వ్యాపారులు 3974 మంది రైతులకు చెందిన 42,626.27 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు.

కార్యవర్గం ఎన్నిక

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 11 : జిల్లా కేంద్రంలోని శ్రీ గోపాలకృష్ణ మఠంలో ఆదివారం జిల్లా (విశ్వకర్మ) ఝాడే సుతార్ మారాఠీ సమాజ్ సంఘం కార్యవర్గాన్ని కులస్తుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా నాగోరావ్, గౌరవ ఉపాధ్యక్షుడిగా జోడే రాందాస్, అధ్యక్షుడిగా జాన్వే సంతోష్, ఉపాధ్యక్షులుగా కాయర్‌కార్ దయాకర్, ప్రధాన కార్యదర్శిగా లాండే విజయ్, కోశాధికారి మానుస్కార్ దిలీప్, సహాయ కార్యదర్శులు వాంఢ్రే వెంకట్‌ను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులను శాలువాతో సన్మానించారు.

ఎదులాపురం : హాల్‌టికెట్ నంబర్లు చూస్తున్న విద్యార్థులు, కుటుంబీకులు

ఎదులాపురం : హాల్‌టికెట్లు పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్, డీసీవో

ప్రశాంతంగా ముగిసిన ప్రవేశ పరీక్ష

ఎదులాపురం, ఫిబ్రవరి 11 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులం అండర్ గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(టీజీ యూజీ సెట్) ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్సీవో కొప్పుల స్వరూప రాణి తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు గంట ముందు చేరుకున్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష కొనసాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదిలాబాద్ రీజియన్ పరిధిలో ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలో మొత్తం 25 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇందులో మంచిర్యాలలో 8, కుమ్రం భీం ఆసిఫాబాద్‌లో 9, ఆదిలాబాద్‌లో 8 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 8,422 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 422 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు. మొత్తం 95.23 శాతం ఉత్తీర్ణత వచ్చిందన్నారు. ఆమె వెంట ఏఆర్సీవో మహేశ్, తదితరులు ఉన్నారు.

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 11 : తెలంగాణ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన ఎనిమిది కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించారు. 2727 మంది దరఖాస్తు చేసుకోగా బాలురు 1277 మంది, బాలికలు 1351 మంది మొత్తం 2628 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆదిలాబాద్‌లోని సాంఘిక, గిరిజన సంక్షేమ గురుకులాల కేంద్రాలను అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తనిఖీ చేశారు. పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, జిల్లా సమన్వయకర్త ఎస్ శ్రీనివాస్ తెలిపారు.

ఆదిలాబాద్‌రూరల్: పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ శ్యామలాదేవి

ఇచ్చోడ, ఫిబ్రవరి 11 : గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశ పరీక్ష మండల కేంద్రంలోని గిరిజన బాలికల, బాలుర సంక్షేమ పాఠశాల, జ్యోతిబాపూలే పాఠశాలలో ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. పరీక్షా కేంద్రాలను ఆర్సీ గంగాధర్ పరిశీలించారు. మొత్తం 816 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 785 మంది విద్యార్థులు హాజరు కాగా 31 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ఆయన వెంట టీడబ్ల్యూఆర్‌జేసీ ఇచ్చోడ ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ ఉన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఒక్క చోట చేరి..ఆనందంగా గడిపి

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 11 : పట్టణంలోని ఆదిలాబాద్ జూనియర్, గౌతమి డిగ్రీ కళాశాలల్లో 2001–06 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం మావలలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఒకే చోట చేరారు. ఒకరినొకరు పలుకరించుకొని ఆనాటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. ఆనాడు విద్యను బోధించిన గురువులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఉత్తమ్, సత్యనారాయణ, శివాజీ, సూరజ్‌సింగ్,, శ్రీనివాస్, చంద్రకాంత్, గోరఖ్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ సంఘ భవనం ప్రారంభం

భవనాన్ని ప్రారంభిస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఎదులాపురం, ఫిబ్రవరి 1 1: ఆదిలాబాద్ జిల్లా బీసీ సంఘం మొదటి అంతస్తు భవనాన్ని ఆదివారం ఎమ్మెల్యే పాయల్ శంకర్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

అప్రోచ్ రోడ్డుకు మరమ్మతులు

ఇచ్చోడ(సిరికొండ), ఫిబ్రవరి 11: సిరికొండ నుంచి ఇంద్రవెల్లి మండలానికి వెళ్లే మార్గంలో ఉన్న కొండాపూర్ వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు గతేడాది వర్షాలకు పూర్తిగా కొట్టుకుపోయింది. రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సహకారంతో ఆదివారం మరమ్మతు పనులు చేపట్టారు. మొరం వేసి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఇమామ్ తెలిపారు. నాగోబా జాతరకు ఈ రోడ్డుపై నుంచే వాహనాలు వెళ్తాయని, వారికి ఇబ్బందులు కాకుండా మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

బాల కవులను ప్రోత్సహించాలి

ఉట్నూర్, ఫిబ్రవరి 11: బాల కవులను మరింత ప్రోత్సహించాలని ఉట్నూర్ సాహితీ వేదిక వ్యవస్థాపకుడు మెస్రం మనోహర్, ఉట్నూర్ ఐటీడీఏ ఇంజినీరింగ్ విభాగం ఈఈ రాథోడ్ భీంరావ్ అన్నారు. ఆదివారం బాల కవులకు పురస్కారాలు అందించారు. 2021 సంవత్సరంలో ఉసావే ఆధ్వర్యంలో రచించిన కవిత్వ పరిమళాలు పుస్తకంలో రచించిన బాల కవులను బాల ప్రతిభ పురస్కారాలతో సత్కరించారు. ఇటీవల బాలకవులతో పాటు ఉసావే అధ్యక్షుడు కవన కోకిల జాదవ్ బంకట్ లాల్, ప్రధాన కార్యదర్శి ముంజం జ్ఞానేశ్వర్‌ను సైతం శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కవులు రాథోడ్ శ్రావణ్, ఇందల్‌సింగ్, వినోద్ కుమార్, మాధవ్ రావు, గంగాసాగర్ పాల్గొన్నారు.

పీహెచ్‌డీ పట్టా పొందిన యువకుడు

ఉట్నూర్, ఫిబ్రవరి 11: ఉట్నూర్‌కు చెందిన గిరిజన యువకుడు రాథోడ్ సునీల్ కుమార్ పీహెచ్‌డీ పట్టాను పొందాడు. అగ్రికల్చర్ ఇంజినీరింగ్ విభాగంలో మెషినరీ, పవర్ ఇంజినీరింగ్ సబ్జెక్ట్‌లో, డిజైన్, డెవలప్‌మెంట్ ఆఫ్ రోబోటిక్ స్పాట్ థిల్లర్ కంప్లానెటర్ టాపిక్‌పై పరిశోధన చేసి ఇండియన్ అగ్రికల్చరల్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ న్యూ ఢిల్లీ చేతుల మీదుగా పట్టాను పొందారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

ఎదులాపురం, ఫిబ్రవరి 11 : ఇటీవల ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జైనథ్ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వీరిలో జస్వంత్, లోకేశ్, వినీత్, శౌర్యరాజ్, సాయికిరణ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఆదివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రంగన్న, బీసీ గురుకులం ఆర్సీవో రాథోడ్ గోపీచంద్, అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రాజేశ్, పాఠశాల సిబ్బంది పీఈటీలు విజీఎస్ రాకేశ్, విజీఎస్ జ్యోతిష్వరణ్ విద్యార్థులను అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, పీఈటీలు

ముగిసిన క్రికెట్ పోటీలు

విజేత జట్టుకు రూ.2లక్షలు నగదు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్సీ

ఎదులాపురం, ఫిబ్రవరి 11 : ఆదిలాబాద్‌లోని డైట్ మైదానంలో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఫైనల్ మ్యాచ్ హోప్ క్రికెట్ క్లబ్ ఆదిలాబాద్, కలీం ఏలెవెన్ జట్ల మధ్య జరిగింది. కలీం ఏలెవన్ జట్టు విజయం సాధించి టోర్నీని కైవసం చేసుకుంది. విజేత జట్టుకు రూ.2లక్షలు, రన్నర్ అప్ జట్టుకు రూ.లక్ష నగదు బహుమతి ఎంఐఎం పార్టీ ఎమ్మెల్సీ మిర్జా రియాజ్ ఉల్ హసన్ అందజేశారు. అలాగే టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

రెండు తలలు ఎనిమిది కాళ్లతో లేగదూడ జననం

బోథ్, ఫిబ్రవరి 11 : కౌఠ(కే) గ్రామంలో రెండు తలలు ఎనిమిది కాళ్లతో లేగదూడ జన్మించింది. కాగా జన్మించిన మరుక్షణమే మృతి చెందింది. పశు వైద్యాధికారి శ్రావణ్ తెలిపిన వివరాల ప్రకారం.. కౌఠ(కే) గ్రామానికి చెందిన మాధవ్ అనే రైతు ఆవు గర్భస్రావం అవుతున్న పరిస్థితుల్లో పశువైద్య సంచార వాహన నంబర్ 1962కు ఫోన్ చేశాడు. వెంటనే స్పందించి పశు వైద్యాధికారి శ్రావణ్, అవినాష్ ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామానికి వెళ్లి ఆపరేషన్ చేశారు. రెండు తలలు ఎనిమిది కాళ్లతో లేగదూడ జన్మించి మృతి చెందిందని వారు తెలిపారు. ఆవును కాపాడినట్లు వారు పేర్కొన్నారు. కొంచెం ఆలస్యమైనా ఆవుకు ప్రాణాపాయం అయ్యేదని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు శ్రావణ్, అవినాశ్, సిబ్బంది పాల్గొన్నారు.

జాతరలో ప్రభుత్వ శాఖల స్టాల్స్ ఏర్పాటు

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 11 : మండలంలోని కేస్లాపూర్‌లో నాగోబా జాతర పురస్కరించుకొని ప్రభుత్వ శాఖలకు చెందిన స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన వివిధ రకాల పరికరాలతో పాటు వస్తువులను ప్రజలు ఆసక్తిగా తిలకించారు. మరికొందరు వాటిని కొనుగోలు చేశారు.

సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో తాగునీరు

సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో భక్తుల కోసం మినరల్ వాటర్‌ను ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే భక్తులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉచితంగా మినరల్ వాటర్ సరఫరా చేశారు.

కొనసాగుతున్న పారిశుధ్య పనులు...

పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు నిర్వహించారు. డీఎల్‌పీవో భిక్షపతిగౌడ్ ఆధ్వర్యంలో ఐదు బృందాలను ఏర్పాటు చేసి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. భక్తుల రద్దీ ఉండే ప్రాంతాల్లో చెత్త లేకుండా ఎప్పటికప్పుడు తొలగించారు. దీంతో జాతరలోని పరిసరాలు శుభ్రంగా కనిపించాయి. నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. కార్యక్రమంలో అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రసాదం కొనుగోలు చేస్తున్న భక్తులు

పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు

ఘనంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం

వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీ దంపతులు

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 11 : జాతర్ల గ్రామంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎంపీ నగేశ్ దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం కల్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ధూప దీప నైవేద్యాలను సమర్పించి హోమం నిర్వహించారు. మండలంలోని ప్రజలు సుఖ సంతోషలతో ఉండాలని వేడుకున్నారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలో నూతన ధ్వజస్తంభం ప్రారంభోత్సవం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఈశ్వర్, నాయకులు రమణ, జాంసింగ్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

జంగుబాయి దర్శనానికి తరలిన ఆదివాసీ గిరిజనులు

జంగుబాయి దర్శనానికి వెళ్తున్న ఆదివాసీ గిరిజనులు

బోథ్, ఫిబ్రవరి 11 : పట్నాపూర్ గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజనులు ఆదివారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం జంగాంలోని జంగుబాయి దర్శనానికి తరలివెళ్లారు. నెల రోజుల దీక్షా కాలం పూర్తి కావడంతో జైజంగో.. జైలింగో దీక్షాపరులతో పాటు భక్తులు దర్శనానికి పయనమయ్యారు. అంతకుముందు గ్రామంలో ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచ్ పంద్రం సుగుణ, శంకర్ భక్తులను దర్శనానికి పంపించారు.

కథల పుస్తకం ఆవిష్కరణ

పుస్తకం ఆవిష్కరిస్తున్న చొక్కారపు వెంకటరమణ, బాల సాహిత్య రచయితలు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 11: ఆదిలాబాద్ రూరల్ మండలం యాపల్‌గూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రాసిన కథల పుస్తకాన్ని ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో కేంద్రసాహిత్య అకాడమీ బాల సాహిత్య అవార్డు గ్రహీత చొక్కారపు వెంకటరమణ, బాల సాహిత్య రచయితలు డాక్టర్ వీఆర్ శర్మ, కోచ చంద్ర మోహన్, ఆంగ్ల బాలసాహిత్య రచయిత రమాషా దివ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. విద్యార్థులు రాసిన కథలు ఎంతో చాలా చక్కగా ఉన్నాయని, రాయించినందుకు కథా పుస్తక సంపాదకుడు, ఉపాధ్యాయుడు గంగయ్యను, రాసిన విద్యార్థులకు ప్రశంసలు కురిపించారు. వారికి సర్టిఫికెట్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గంగన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాగోబాను దర్శించుకున్న న్యాయమూర్తి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి దుర్గే గణేశ్‌ను సన్మానిస్తున్న మెస్రం వంశీయులు

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 11: గోదావరిఖని ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ దుర్గే గణేశ్ నాగోబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం కేస్లాపూర్ నాగోబా జాతరను జడ్జి సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మెస్రం వంశీయులు జడ్జిని శాలువాతో సన్మానించి నాగోబా ఫొటోను అందజేశారు.

శివపార్వతుల విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

భీంపూర్, ఫిబ్రవరి 11 : పిప్పల్‌కోటి గ్రామంలో నిర్మించిన శివాలయంలో ఆదివారం గణపతి, శివపార్వతులు, నందీశ్వరుడి విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించారు. శివదీక్షాపరులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మహా అన్నదానంలో జిల్లాతో పాటు మహారాష్ట్ర నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)
అసెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్ - 500 038.

ఇ–వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ–వేలం అమ్మకం ప్రకటన.
దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకొబడిన దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", " ఏది వుంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.
రిజర్వు ధర మరియు బయానా వివరాలు కూడా దిగువ తెలియజేయబడినవి.

రుణగ్రహీత మరియు తనఖాదారు పేరు మరియు చిరునామా: M/s. శ్రీ జగదాంబ ఇండస్ట్రీస్, డి.నం. 6-6-11/3/20, గంజ్ రోడ్, ఆదిలాబాద్ – 504001. కో–ఆబ్లిగెంట్/ తనఖాదారు/ హామీదారు: ఫ్యాక్టరీ: M/s. శ్రీ జగదాంబ ఇండస్ట్రీస్, సర్వే నం. 23/AA, NH–7 రోడ్, లక్కంపూర్ గ్రామం, నేరడిగొండ మండలం, ఆదిలాబాద్ జిల్లా. కో–ఆబ్లిగెంట్/ తనఖాదారు/ హామీదారు: శ్రీ కట్టూరి గంగాధర్, తండ్రి సుదర్శన్, ఇం.నం. 4–3–71/4/2, ద్వారకానగర్, ఆదిలాబాద్ – 504001. శ్రీమతి కట్టూరి జయశ్రీ, భర్త గంగాధర్, ఇం.నం. 4–3–71/4/2, ద్వారకానగర్, ఆదిలాబాద్ – 504001. శ్రీ వకుళాభరణం ఆదినాథ్, తండ్రి నర్సింహ యోగి, ఇం.నం. 1–2–54/4/5/1, ఆదిలాబాద్ – 504001. శ్రీమతి కట్టూరి కీర్తి, తండ్రి గంగాధర్, ఇం.నం. 4–3–71/4/2, ద్వారకానగర్, ఆదిలాబాద్ – 504001. M/s. శ్రీ జగదాంబ ప్రెస్సింగ్ అండ్ ఆయిల్ మిల్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్ట్‌నర్: శ్రీ కట్టూరి గంగాధర్, తండ్రి సుదర్శన్, ఇం.నం. 4–3–71/4/2, ద్వారకానగర్, ఆదిలాబాద్ – 504001.
విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తి నుండి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: 31.01.2024 నాటికి రూ. 5,11,65,524.05 మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు & ఖర్చులు.

విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ
ఆస్తి నం. 1: శ్రీ కట్టూరి గంగాధర్, తండ్రి సుదర్శన్ మరియు శ్రీమతి కట్టూరి జయశ్రీ, భర్త గంగాధర్‌కు చెందిన ప్లాంట్ మరియు మెషినరీ మరియు దానిపై నిర్మించిన సూపర్ స్ట్రక్చర్స్‌తో సహ ఆదిలాబాద్ జిల్లా, నేరడిగొండ మండలం,లఖంపూర్ గ్రామం, NH–7 రోడ్ ప్రక్కన, సర్వే నం. 23 /AAలో గల 4 ఎకరాల 39 గుంటల విస్తీర్ణపు భూమి. సేల్ డీడ్ నం. 264/2005 మరియు రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నం. 322/2005 ఆఫ్ SRO బోథ్ ప్రకారం సరిహద్దులు: తూర్పు: రోడ్, పడమర: పోశెట్టి మరియు బాబు భూమి, ఉత్తరం: పనాది, దక్షిణం: గణేష్ రావు భూమి. గూగుల్ కో–ఆర్డినేట్స్:19.317577, 78.410352

రిజర్వు ధర: రూ. 1,94,49,000/- బయానా: రూ. 19,45,000/- బిడ్ పెంపుదల: రూ. 1,95,000/-

ఆస్తి నం. 2: శ్రీ వకుళాభరణం ఆదినాథ్, తండ్రి నర్సిములుకు చెందిన ఆదిలాబాద్ (M&D), బొక్కలగూడ, ప్రగతి విద్యాలయం ప్రక్కన, బ్లాక్ నం.1, వార్డ్ నం. 1, సర్వే నం. 327/2లో డి.నం. 1–2–54/4/5/3 గల దానిలో సూపర్ స్ట్రక్చర్స్‌తో సహ 30'*60=1800 చ.అ.=200 చ.గజాల ఏరియా విస్తీర్ణంలో 5 గుంటల విస్తీర్ణపు మొత్తం ఏరియా, సర్వే నం. 327/2లో భూమి. సేల్ డీడ్ నం. 1565/2002, తేది: 22–05–2002 ప్రకారం సరిహద్దులు: తూర్పు: సర్వే నం. 327/2లో మిగిలిన ఏరియా, పడమర: రోడ్, ఉత్తరం: హనుమాన్ టెంపుల్, దక్షిణం: వి. వెంకటమ్మ సర్వే నం. 327/2లో మిగిలిన ఏరియా. గూగుల్ కో–ఆర్డినేట్స్:19.666453, 78.540135

రిజర్వు ధర: రూ. 51,15,000/- బయానా: రూ. 5,12,000/- బిడ్ పెంపుదల: రూ. 52,000/-

తేది: 09.02.2024 తదుపరి వివరాలకు సంప్రదించండి: 9440865128

ఇ–వేలం తేది మరియు సమయం: 28.02.2024న మ॥12.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య
(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ–వేలం వెబ్‌సైట్: www.mstcecommerce.com

బయానా మొత్తం దాఖలు కొరకు ఆఖరి తేది: వేలం సమయం వరకు

పై ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: 17.02.2024న మ॥ 1.00 గం. మరియు సా॥ 5.00 గం. మధ్య

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు https:"www.unionbankofindia.co.in, https: "www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp"లో ఏర్పాటు చేయబడిన లింక్ చూడగలరు. రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు కొరకు దర్శించండి: https:" www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp". ఆసక్తిగల బిడ్డరు అధీకృత అధికారులు 249/3RT, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, SR నగర్, హైదరాబాద్ – 500 038, తెలంగాణ వారిని సంప్రదించవచ్చును. మొబైల్ నం. 9391315006, 9849365426.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ద 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ–వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు గ్యారంటార్/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ శాఖ